విశ్రాంత ఉద్యోగిని బెదిరించి.. సొమ్ము స్వాహా

ఎండాడ, న్యూస్‌టుడే: డిజిటల్ అరెస్టు పేరుతో ఓ విశ్రాంత ఉద్యోగిని భయపెట్టి రూ.66 లక్షలు కాజేసిన ఘటనపై విశాఖ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని బుధవారం అరెస్టు చేశారు. నగరానికి చెందిన విశ్రాంత ఉద్యోగికి కొద్ది రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి డిపాజిట్ ప్రొటక్షన్ బోర్డు ముంబయి అధ్యక్షుడిగా పరిచయం చేసుకున్నాడు. కొలాబా పోలీస్ స్టేషన్‌లో మనీ లాండరింగ్ కేసు నమోదైందని చెప్పి ఫోన్ కాల్‌ను మహారాష్ట్ర పోలీస్ డీఐజీ వికాస్ శర్మ అని చెప్పుకునే మరో వ్యక్తికి బదిలీ చేశాడు. కెనరా బ్యాంక్‌లో ఖాతా తెరిచి, ఆ ఖాతా ద్వారా కోట్లాది రూపాయలు మనీ లాండరింగ్ జరిగిందని, దీనిపై సుప్రీంకోర్టు అరెస్టు జారీ చేసిందని వికాస్ శర్మ బాధితుడిని బెదిరించాడు. దర్యాప్తులో భాగంగా ఎవరితో మాట్లాడొద్దని ఒంటరిగా ఉంటూ నిరంతరం వీడియో కాల్‌లో అందుబాటులో ఉండాలని భయపెట్టారు. ఐదు రోజుల పాటు మానసిక ఒత్తిడికి గురిచేసిన అనంతరం రూ.66 లక్షలు బదిలీ చేయించుకున్నారు. మోసపోయినట్లు తెలుసుకున్న విశ్రాంత ఉద్యోగి విశాఖ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు గుంటూరుకు చెందిన చాగంటి గౌతమ్ (40)ను నిందితునిగా గుర్తించి రిమాండ్‌కు తరలించారు.

PUBLIC NOTICE

Under instructions from my client Smt. Cheenupati Aruna W/o Sri. Yeddula Venkata Ramana Reddy, residing at 7-5-1/55, Flat No. A-601, Magestic Towers, Nr. Kalimatha Temple, R.K..Beach, Panduranga Puram, Visakhapatnam 530003, I issue this public notice.

Whereas my client intends to purchase the below mentioned schedule property bearing (1) Plot Nos: 75 in an extent of 533 Sq Yards or 445.65 Sq Mts, and (2) Plot No: 76 in an extent of 533 Sq Yards or 445.65 Sq Mts, situated in Paradesipalem (V), Madhurawada (U), Visakhapatnam bearing LP.No.1/2024 issued by VMRDA Vide Rc.No. 1526/2015/L5 (e-54125) dt. 31-03-2025 from the legal heirs of Late Sri. Pappu Purushottam Rao, Viz. (1) Smt. P. Chaya Lakshmi (2) Sri Pappu Kartik Sambasiva, (3) Sri Pappu Vivekananda Appala Narasimha, (4) Sri Pappu Ravikanth Srinivasa and (5) Smt. Pappu Gayatri (Daughter).

Whereas the General Public are hereby informed and cautioned that if any person has any Objection / Claim / Right / Title and interest in the said property they may call upon the under signed along with necessary documents evidencing their Objection / Claim / Right / Title and interest in the schedule property within 10 days from the date of this notice failing which my client presumes that there are no Objection / Claims / Right / Title and interest upon the schedule mentioned property and shall go ahead with the transaction. All or any such Objection / Claim / Right / Title and Interest received after stipulated period shall be presumed an afterthought to the said Public Notice and shall not have any bearing on my client. Hence this Notice.

SCHEDULE OF PROPERTY

All piece and parcels of lands bearing Plot Nos 75 and 76, in an extent of 533 Sq Yards or 445.65 Sq Mts each forming a single bit 1066 Sq Yards or 891.311 Sq Mts, of Survey No. 108, bearing Patta No. 148, situated in the Paradesipalem (V), Madhurawada Urban Visakhapatnam covered by LP No. 1/2024 VMRDA Vide Rc.No. 1526/2015/L5 (e-54125) dt. 31-03-2025 and bounded as follows.

(1) Plot No. 75	(2) Plot No.76
East: Plot No.76, South: 30 Feet Road, West: Plot No 74, North: Plot No H	East: 20 Feet Road, South: 30 Feet Road, West: Plot No. 75, North: Plot No H

S.R. KOMARAVOLU, HIGH COURT ADVOCATE
53-17-55/6, Flat No. 502, A.R. Residency, Shivalayam Street, Maddilapalem, Visakhapatnam -530013. E-Mail: kavsp2015@gmail.com
Ph: +91 8977897765, 8019018010

బంగారం, డబ్బు కోసం మహిళ దారుణహత్య

లక్ష్మి (పాతచిత్రం)

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: బంగారం, డబ్బు కోసం పట్టపగలు ఓ దుండగుడు మహిళ గొంతు నులిమి హత్య చేసిన ఘటన నగరంలో సంచలనం సృష్టించింది. ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆరిలోవ పాతపోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా కనకదుర్గనగర్‌లో కాపు రమణ, లక్ష్మి (45) దంపతులు నివాసం ఉంటున్నారు. రమణ జీవీఎంసీ ఉద్యాన విభాగంలో పనిచేస్తున్నారు. బుధవారం ఉదయం 9గంటలకు విధులకు వెళ్లారు. లక్ష్మి ఒక్కరే ఇంట్లో ఉండగా ఉదయం 10.15 గంటలకు సుమారు 35ఏళ్ల వయసున్న దుండగుడు ఇంట్లోకి ప్రవేశించాడు. ఇంట్లో ఉన్న సీసీ కెమెరాలో ఈ దృశ్యం రికార్డయింది. పరిసరాలను పరిశీలించిన అతను తిరిగి వెళ్లిపోయాడు. తర్వాత మళ్లీ 11 గంటల సమయంలో నెత్తిపై టోపీ, ముఖానికి మాస్క్ ధరించి వచ్చాడు. ఇంట్లోకి ప్రవేశించి లక్ష్మిపై దాడిచేసి గొంతునులిమి చంపేశాడు. అనంతరం ఆమె ఒంటిపై ఉన్న 8తులాల బంగారు ఆభరణాలు, బీరువాలో ఉన్న రూ.5 లక్షల నగదును తీసుకుని వెళ్లిపోయాడు. సాయంత్రం 5గంటలకు ఇంటికొచ్చిన రమణ భార్యను పిలిచినా స్పందించలేదు. అచేతనంగా పడి ఉండటం.. ముక్కులో నుంచి రక్తం వచ్చి ఉండటం గమనించారు. బంగారం, నగదు లేకపోవడంతో కుమార్తె, కుమారుడు, అల్లుడికి తెలిపారు. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు అంబులెన్స్‌ను పంపించారు. అంబులెన్స్ సిబ్బంది వచ్చి పరిశీలించగా అప్పటికే లక్ష్మి మరణించినట్లు ధ్రువీకరించారు. క్లూస్‌టీం ఘటనా స్థలిలో ఆధారాలను సేకరించింది. బాగా రెక్కీ నిర్వహించిన వ్యక్తే ఈ దారుణానికి పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు. భర్త రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. మృతురాలి కుమార్తె, కుమారుడు, బంధువులు అక్కడికి సమీపంలో నివాసం ఉంటున్నా సాయంత్రం వరకు ఆమె మృతిచెందిన విషయం గుర్తించలేకపోయారు.

తోడుగా వచ్చి.. ప్రాణాలు తీసే..!

సహజీవనం చేస్తున్న వ్యక్తిని హతమార్చిన మహిళ

మృతి చెందిన నాగశివ

ఆనందపురం, న్యూస్‌టుడే : కొన్నాళ్ల నుంచి సహజీవనం సాగిస్తున్న ఇద్దరి మధ్య గొడవలు రావడంతో, పురుషుడిని మహిళ దారుణంగా హత్య చేసిన ఘటన ఆనందపురం శివారు పందుల ఫారంలో చోటు చేసుకుంది. బుధవారం పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలివి. మధురవాడ ప్రాంతానికి చెందిన పైడిరాజు ఆనందపురం శివారులో రెండేళ్ల నుంచి పందుల ఫారం నిర్వహిస్తున్నాడు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన ఎస్.నాగశివ(38), షేక్ ముబీనా(శ్రావణి)(41) భార్యాభర్తలుగా పరిచయం చేసుకుని, ఫారం నిర్వహణ పనులు చూసుకుంటున్నారు. మంగళవారం అర్ధరాత్రి ఇద్దరూ మద్యం తాగి, ఆ మత్తులో గొడవ పడ్డారు. అయితే బుధవారం ఉదయం నాగశివ మృతి చెందినట్లు శ్రావణి 112 నెంబర్‌కు సమాచారం ఇచ్చింది. ఆనందపురం పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతి చెందిన తీరు, పరిసరాలు అనుమానాస్పదంగా ఉండడంతో ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. మధురవాడ ఏసీపీ అప్పలరాజు ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీం సభ్యులు ఆధారాలు సేకరించారు. మృతుడి శరీరంపై గట్టి దెబ్బలు ఉండడంతో శ్రావణిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించి, ఆమె హత్య చేసినట్టు నిర్ధారించారు. నిందితురాలికి గతంలోనే వివాహం అయినట్టు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో గొడవ పడడంతో హత్య జరిగిందా..? పథకం ప్రకారమే జరిగిందా...? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతుడి బంధువులకు సమాచారం ఇచ్చినట్లు సీఐ వాసునాయుడు తెలిపారు.

19న అప్రెంటీస్‌షిప్ మేళా

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: దువ్వాడ విజ్ఞాన్ కళాశాలలో ఈ నెల 19న విశాఖ ఉక్కు అప్రెంటీస్‌షిప్ మేళా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌షిప్‌నకు బీఈ, బీటెక్, బీఏ, బీఎస్సీ, బీకాం, బీబీఏ, బీసీఏ, బీబీఎం.., టెక్నీషియన్ అప్రెంటీస్‌షిప్‌నకు డిప్లమో అన్ని విభాగాలు చదివిన విద్యార్థులు అర్హులన్నారు. 2022-2026 సంవత్సరాలలో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. హాజరయ్యేవారు తప్పనిసరిగా నేషనల్ అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

ఐఎఫ్‌ఆర్‌లో ఫైర్, డ్రోన్ షో

క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

నౌకాదళం అధికారులతో కలిసి బీచ్‌రోడ్డులో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్‌ఆర్) నిర్వహణకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని, వీక్షకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఆయన వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్, నౌకాదళం, పోలీసు, జీవీఎంసీ, ఇతర శాఖల అధికారులతో కలిసి ఆర్కేబీచ్‌లో ఏర్పాట్లు పరిశీలించారు. ఐఎఫ్‌ఆర్‌లో భాగంగా నిర్వహించే ఫైర్, డ్రోన్ షోలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. ప్రధాన వేదిక, వీఐపీల సీటింగ్, వాహనాల పార్కింగ్, సాధారణ ప్రజలకు అవసరమైన గ్యాలరీలు, క్యూలైన్లు, ఎల్ఈడీ తెరల ఏర్పాటు, కంట్రోల్ రూమ్ నిర్వహణ తదితరాల్లో స్పష్టమైన ప్రణాళిక ఉండాలన్నారు. జెట్టీ ప్రాంతంలో ఉన్న బోట్లను తరలించాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, వైద్యశిబిరాలు, అంబులెన్స్ వాహనాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ★ అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ(ఐఎఫ్‌ఆర్)లో భాగంగా 19న ఆర్కేబీచ్‌లో 'అంతర్జాతీయ సిటీ పరేడ్‌ను నిర్వహించనున్నట్లు కలెక్టర్ హరేంధిరప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన కలెక్టరేట్‌లో మాట్లాడారు. 'రాష్ట్రానికి చెందిన బృందాలతో పాటు, విదేశీ కళాకారుల ప్రదర్శనలు ఉంటాయి. రాష్ట్ర చరిత్ర, సంస్కృతి ప్రతిబింబించేలా రెండు ప్రభుత్వ శకటాలను ప్రదర్శిస్తాం. 19న నిర్వహించే అన్ని కార్యక్రమాలు 18న సన్నాహకంగా జరుగుతాయి. ఈ రెండు రోజులు ప్రజలు హాజరై విన్యాసాలు తిలకించొచ్చు. ఆనందపురం మండలం జగన్నాథపురంలో ఐటీ పార్కు ఏర్పాటు అంశం పరిశీలనలో ఉంది' అని పేర్కొన్నారు.

ఉద్యోగాలకు 26మంది ఎంపిక

ఉద్యోగ మేళాలో పాల్గొనేందుకు వచ్చిన నిరుద్యోగులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరో ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు స్పందన లభించింది. మొత్తం 124మంది నిరుద్యోగులు హాజరయ్యారు. 9కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు. క్వెస్ కార్ప్‌కు 15 మంది, డెక్కన్ ఫైన్ కెమికల్స్‌కు ముగ్గురు, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్‌కు నలుగురు, ఫాక్స్‌కాన్‌కు నలుగురు మొత్తం 26మంది ఎంపికయ్యారు. గురువారం కూడా ఉద్యోగ మేళా ఉంటుందని ఏయూ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరో డిప్యూటీ చీఫ్ కె.దొరబాబు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 9666909050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత : శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీ దేవి, భర్త : శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, డి. నెం.30-82-1/29, ప్లాట్ నెం.29 పార్ట్, టి.ఎస్.నెం.60/2, రోడ్డు నెం.3, వార్డు నెం.53, జోన్ 5, తిరుమల నగర్, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం - 530044. వేరొక చిరునామా: శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీ దేవి, భర్త : శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, డి.నెం.2-38/1, రామాలయం వీధి, చౌడువాడ, కె.కోటపాడు - 531034. వేరొక చిరునామా: శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీ దేవి, భర్త : శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, డి.నెం.30-83-20, కణితి రోడ్డు, ఆర్‌హెచ్ కాలనీ, వడ్లపూడి, విశాఖపట్నం - 530046. శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, తండ్రి : అప్పన్న, డి. నెం.30-82-1/29, ప్లాట్ నెం.29 పార్ట్, టి.ఎస్.నెం.60/2, రోడ్డు నెం.3, వార్డు నెం.53, జోన్ 5, తిరుమల నగర్, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం - 530044. వేరొక చిరునామా: శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, తండ్రి :అప్పన్న, డి.నెం.2-38/1, రామాలయం వీధి, చౌడువాడ, కె.కోటపాడు - 531034. వేరొక చిరునామా: శ్రీ సిరిమిశెట్టి పోతురాజు, తండ్రి: అప్పన్న, డి.నెం.30-83-20, కణితి రోడ్డు, ఆర్‌హెచ్ కాలనీ, వడ్లపూడి, విశాఖపట్నం - 530046. డిమాండ్ నోటీసు తేది: 05-04-2024

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.04.04.2024 నాటికి రూ.43,98,296/- + తేది.05.04.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.06-02-2026 నాటికి రూ.52,57,011.49 పై + తేది.07.02.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (ముందటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తుల వివరములు:

పెదగంట్యాడ ఎస్.ఆర్.ఓ వద్ద రిజిస్టరు కాబడిన తేది.21.11.2012 నాటి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.2618/2012 ప్రకారం శ్రీమతి సిరిమిశెట్టి లక్ష్మీదేవి, భర్త : సిరిమిశెట్టి పోతురాజు గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: విశాఖపట్నం, పెద గంట్యాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, జీవిఎంసి పరిధి, వడ్లపూడి గ్రామం, తిరుమల నగర్, రోడ్ నెం.3 వద్ద, సర్వే నెం.60/2 లోని ప్లాట్ నెం.29 పార్ట్ (అప్రూవ్డ్ వుడా లే అవుట్ బిఎల్‌పి నెం.36/92, ఎల్‌పి నెం.23/96)తో కూడిన మొత్తం 267 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉత్తరం వైపు 133.33 చ॥గ॥లు లేదా 111.481 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందు డోర్ నెం.30-82-1/29తో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఎమ్.వి. ప్రసాద్ గారి భవనం, దక్షిణం : ఇట్ల అనురాధ గారికి చెందిన ఆస్తి, పడమర : 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : 40 అ॥ల వెడల్పు రోడ్డు. స్థలం కొలతలు : తూర్పు వైపు: 30 అ॥లు లేదా 9.14 మీ॥లు, దక్షిణం వైపు : 40 అ॥లు లేదా 12.19 మీ॥లు, పడమర వైపు: 30 అ॥లు లేదా 9.14 మీ॥లు, ఉత్తరం వైపు : 40 అ॥లు లేదా 12.19 మీ॥లు.

రిజర్వు ధర : రూ.1,10,04,000/- ధరావత్తు : రూ.11,00,400/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

గమనిక : ఋణగ్రహీత ఎస్.ఎ. నెం.251/2025 డిఆర్‌టి, విశాఖపట్నంలో దాఖలు చేసినారు. కానీ, స్టే లేదు.

ఇ-వేలం తేదీ : 16-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:12-02-2026 నుండి 15-03-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి. 2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:07-02-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పూర్వ విద్యార్థుల సేవలు ప్రశంసనీయం

కేజీహెచ్‌కు ఆరు వెంటిలేటర్లు వితరణ

అంకానా ప్రతినిధి డాక్టర్ నాగుల సీతారామయ్యను సన్మానిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, చిత్రంలో వైద్యులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ప్రభుత్వ వైద్య సంస్థలను బలోపేతం చేయడంలో పూర్వ విద్యార్థుల పాత్ర కీలకమని కలెక్టర్ హరేంధిరప్రసాద్ అన్నారు. ఆంధ్ర వైద్య కళాశాల 1966 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, ఉత్తర అమెరికాలో స్థిరపడిన ఏఎంసీ పూర్వ విద్యార్థుల సంఘం (అంకానా) ఆధ్వర్యంలో రూ.48 లక్షల విలువ చేసే ఆరు అత్యాధునిక వెంటిలేటర్లను కేజీహెచ్ పిల్లల విభాగానికి వితరణగా అందించారు. బుధవారం సాయంత్రం సంబంధిత విభాగంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం పూర్వ విద్యార్థులు డాక్టర్ నాగుల సీతారామయ్య, డాక్టర్ జి.గురుప్రసాద్‌ను కలెక్టర్ సత్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఐ.వాణి, ఎన్టీఆర్ వర్సిటీ విశ్రాంత ఉపకులపతి డాక్టర్ టి.రవిరాజు, అంకోసా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎస్‌కేఈ.అప్పారావు, డాక్టర్ పీవీ.సుధాకర్, విశ్రాంత ప్రిన్సిపల్స్ డాక్టర్ టి.రాధ, డాక్టర్ ఈ.పెదవీర్రాజు, డాక్టర్ వీవీజీ.మోహన్, తదితరులు పాల్గొన్నారు.

నగర ప్రణాళికాధికారి సరెండర్

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ ప్రణాళికాధికారి (సీపీ) మీనాకుమారిని బుధవారం సాయంత్రం ప్రభుత్వానికి సరెండర్ చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండడంతోనే సరెండర్ చేసినట్టు కమిషనర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. ఆమె స్థానంలో మరో అధికారిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరామని కమిషనర్ తెలిపారు. ★ గాజువాకలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు చెందిన భవనాన్ని నాటి వైకాపా పాలనలో సగానికిపైగా కూల్చేసిన అంశంపై మీనాకుమారిని దర్యాప్తు అధికారిగా నియమించారు. నాటి వాస్తవాలను, కొందరు ఉన్నతాధికారుల పేర్లను ఆమె నివేదికలో పొందుపరిచారు. అలాగే ఓ మురికివాడకు టీడీఆర్ పత్రాలు జారీ చేయాలని వచ్చిన దస్త్రాన్ని తిప్పి పంపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న రెండు భారీ టీడీఆర్ దస్త్రాలను సైతం ఆమె పక్కన పెట్టేశారు. ఈ నేపథ్యంలో జరిగిన ఈ పరిణామం చర్చనీయాంశమవుతోంది.

ఉద్యమ పథంలో కార్మికలోకం..

న్యూస్‌టుడే, సింధియా

కార్మికుల సమస్యలను ఏకరవు పెడుతున్నా ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయని కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి ఈ క్రమంలోనే 'భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) మినహా అన్ని ప్రధాన కార్మిక సంఘాలు ఈనెల 12న జాతీయ స్థాయిలో సమ్మెకు పిలుపునిచ్చాయి.

సమ్మెలో ప్రధాన డిమాండ్లు ఏమిటంటే..

★ పూర్వపు కార్మిక చట్టాలను కుదించి కేవలం నాలుగు లేబర్ కోడ్స్‌గా విభజించడాన్ని తప్పు పడుతూ వాటిని రద్దు చేయాలని

★ ప్రభుత్వ రంగ కంపెనీలను ప్రైవేట్‌పరం చేయడాన్ని నిలువరించాలని ★ విదేశీ ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని తగ్గించాలని

★ పని గంటలు పెంచి శ్రమ దోపిడీని నిరోధించాలని ★ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని

★ కనీస వేతనాలు అమలు చేయాలని ★ రవాణా భత్యం, స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని

★ అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్యకర్తలు, 104, 108 సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర వాటిపై సంబంధిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

★ ఈ సమ్మె కారణంగా నిత్యావసరాల సామగ్రి రవాణాకు ఎలాంటి ఆటంకం ఎదురవ్వకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా పాలనా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. వీటిలో ముఖ్యంగా విమానయాన, ఇంధన సరఫరా, పాలు, వంట గ్యాస్, వైద్య ఆరోగ్య సేవలకు చెందిన విభాగాలకు పోలీసు భద్రత కల్పిస్తున్నాయి.

★ విశాఖ ఉక్కు, పోర్టు అథారిటీ, బీహెచ్‌పీవీ, నేవల్ డాక్‌యార్డు, హిందుస్థాన్ షిప్‌యార్డులలో 18,860 మంది శాశ్వత ఉద్యోగులు పనిచేస్తుండగా, ఒప్పంద ఉద్యోగులు 28,430 మంది ఉన్నారు. అచ్యుతాపురం, పరవాడ, దువ్వాడ ఆర్థిక మండళ్లలో 80వేల మందికి పైగా విధులు నిర్వర్తిస్తున్నారు.

★ ఉత్పత్తి కారక పరిశ్రమల్లో ఉత్పాదకతకు విఘాతం కలగకుండా ముందు రోజు రాత్రి షిఫ్టుల్లో పనిచేసే విధంగా అధికారులు, ఉద్యోగులకు అదనపు డ్యూటీలు వేయడం లాంటి అంశాలకు యాజమాన్యాలు మొగ్గు చూపుతున్నాయి. వీటిలో ముఖ్యంగా విశాఖ స్టీల్‌ప్లాంటు, కోరమాండల్, చమురు శుద్ధి కర్మాగారంతోపాటు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐవోసీ కంపెనీల టెర్మినళ్ల నుంచి ఇంధన రవాణా కోసం ప్రత్యేక ఏర్పాట్లు సాగిస్తున్నాయి.

ఆసక్తిగా క్రికెట్ పోటీలు

కె.విజయ్ కుమార్

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శేఖర్‌రావు స్మారక క్రికెట్ పోటీలు బుధవారం ఆసక్తిగా సాగాయి. ★ రైల్వేస్టేడియంలో జరిగిన మొదటి మ్యాచ్‌లో అవెంజర్స్ సీసీ జట్టు 7 వికెట్ల తేడాతో పీఎంపాలెం సీసీ జట్టుపై విజయం సాధించింది. అవెంజర్స్ జట్టులో **కె.విజయ్‌కుమార్ 53 పరుగులు** చేశాడు. రెండో మ్యాచ్‌లో భీమిలి క్రికెట్ అసోసియేషన్ జట్టు 39 పరుగుల తేడాతో అమెచ్యూర్స్ సీసీ జట్టుపై గెలుపొందింది. ★ త్రిష్ణ మైదానంలో జరిగిన తొలి మ్యాచ్‌లో గౌరీ యూత్ సీసీ జట్టు 23 పరుగులతో వైజాగ్ వీకింగ్స్ జట్టుపై గెలుపొందింది. రెండో మ్యాచ్‌లో శివాజీ సీసీ జట్టు 3 పరుగుల తేడాతో స్టాలియన్స్ సీసీ జట్టుపై విజయం సాధించింది.

జాతీయ కవితా పోటీల విజేతల వివరాలు వెల్లడి

సీతంపేట, న్యూస్‌టుడే: విశాఖలోని సహృదయ సాహితి సంస్థ 46వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన జాతీయ స్థాయి కవితల పోటీల ఫలితాలను సంస్థ అధ్యక్షుడు శిఖరమంత్రి ప్రభాకర్ బుధవారం విడుదల చేశారు. దేశవ్యాప్తంగా మొత్తం 145 కవితలు రాగా అందులో నిజామాబాద్‌కు చెందిన బి.కళాగోపాల్ రాసిన శీతలపెట్టెలు(ప్రథమ), విశాఖ నగరానికి చెందిన చొక్కర తాతారావు రాసిన ఈ రాత్రిని అప్పుడే తెల్లారనివ్వకండి(ద్వితీయ), పిడుగురాళ్లకు చెందిన వై.సీహెచ్.కె.మోహనరావు రాసిన పాదముద్రిక(తృతీయ) కవితలు ఎంపికయ్యాయి. ప్రోత్సాహక బహుమతి కింద యానాంకు చెందిన పి.అశోక్ కుమార్ రాసిన అక్షరగమనం, విశాఖ జిల్లా పెందుర్తికి చెందిన అరుణం శ్రీనివాస్ రాసిన యుద్ధభాష, శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసకు చెందిన కుప్పిలి వెంకటరాజారావు రాసిన ఎండుటాకు కవితలు ఎంపికయ్యాయి. ఈనెల 20న విశాఖలోని పౌర గ్రంథాలయంలో నిర్వహించనున్న కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు.

మార్చి 1 నుంచి రాష్ట్రస్థాయి కరాటే పోటీలు

ట్రోఫీ ఆవిష్కరిస్తున్న సినీనటుడు సుమన్, తదితరులు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : విశాఖ వేదికగా మార్చి ఒకటి నుంచి రాష్ట్రస్థాయి కరాటే పోటీలు నిర్వహించనున్నారు. బుధవారం హెచ్‌బీకాలనీలోని మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో సినీనటుడు సుమన్, భాజపా నాయకులు పరశురామరాజు, కరణం రెడ్డి నర్సింగరావు పాల్గొని ట్రోఫీని ఆవిష్కరించారు. బొత్స స్క్వేర్ ఆవరణలో జరిగే పోటీలకు రాష్ట్రంలోని నలుమూలల నుంచి వందలాది మంది క్రీడాకారులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో 'ద' జిల్లా ఒలింపిక్ సంఘం కార్యదర్శి సూర్యనారాయణ, భాజపా నాయకులు సురేష్, కరాటే సంఘం ప్రతినిధి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా...!

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలోని ఆశీలుమెట్ట సమీప కేపీ.పాల్ ఫంక్షన్‌హాల్ ప్రాంగణంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన సైమా బ్యూటీ ఎక్స్‌పో ఆకట్టుకుంది. పలువురు యువతులు, మోడల్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. మోడల్ ఒస్మాజాస్మిన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎక్స్‌పో నిర్వాహకులు మోక్ష మాట్లాడుతూ...బ్యూటీ అండ్ వెల్‌నెస్ విభాగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. మాజీ ఉప మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలు విశాఖలో నిర్వహించడం అభినందనీయమన్నారు. మన్యంవీరుడు చిత్ర నిర్మాత, నటుడు ఆర్‌వీ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వివాహ ఆహ్వానం అందజేత

సీఎం చంద్రబాబుకు ఆహ్వానపత్రిక అందిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు దంపతులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాసరావు కుమారుడి వివాహానికి హాజరు కావాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఆహ్వానపత్రికలు అందజేశారు. మేయర్ దంపతులు బుధవారం అమరావతి వెళ్లి సీఎం, మంత్రి లోకేశ్‌తో పాటు తదితరులను కలిశారు. మేయర్ సోదరులు పీలా గోవింద సత్యనారాయణ, పీలా కృష్ణ అప్పారావు, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బోర్‌వెల్ రంగాన్ని ఆదుకోవాలని నిరసన

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: బోర్‌వెల్ రంగం సంక్షోభంలో చిక్కుకుందని, ప్రభుత్వాలు పెద్ద మనసుతో ఆదుకోవాలని ఉమ్మడి విశాఖ జిల్లా బోర్‌వెల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.ఎస్.ఆర్.ప్రభోజి కోరారు. 69వ వార్డు నాతయ్యపాలెంలో బుధవారం సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం బోర్‌వెల్ వాహనాలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభోజి మాట్లాడుతూ డ్రిల్లింగ్ సామగ్రి, డీజిల్, ముడి సరకుల ధరలు పెరగడంతో నిర్వహణ వ్యయం పెరిగిందన్నారు. ఈ రంగాన్ని నమ్ముకొని వేలమంది జీవిస్తున్నారన్నారు. నిర్వహణ వ్యయం పెరగడంతో ధరలు పెంచాల్సి వస్తోందని, రైతులు, ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. చైనా నుంచి దిగుమతి చేసుకొనే బిట్ల ధరలు 195 శాతం పెరిగాయన్నారు. గతంలో రూ.22వేలు ఉండే బిట్టు ఇప్పుడు దాదాపు రూ.65వేలకు చేరిందని పేర్కొన్నారు. సంఘం ప్రతినిధులు జి.వరప్రసాద్, నవీన్‌రెడ్డి, రాజేంద్ర, మోహన్ కృష్ణ, నరేంద్ర, ప్రసాదరావు, నారాయణ, బాలరాజు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సంఘం ప్రతినిధులు, సభ్యులు

ఘనంగా ఐఓబీ వ్యవస్థాపక దినోత్సవం

అనాథాశ్రమం విద్యార్థులతో ఓవర్సీస్ బ్యాంకు ప్రతినిధులు

సీతంపేట, న్యూస్‌టుడే: ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు(ఐఓబీ) 90వ వ్యవస్థాపక దినోత్సవాన్ని విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని వుడా, మెయిన్, అక్కయ్యపాలెం, ఎన్ఏడీ కూడలి, పెదవాల్తేరు శాఖల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఐఓబీ ప్రాంతీయ మేనేజర్ రవికుమార్ గుప్తా సిబ్బందితో కలిసి జనరేషన్ యువ అనాథాశ్రమం విద్యార్థులకు నిత్యావసరాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలు బ్యాంకు సామాజిక బాధ్యత పట్ల ఉన్న నిబద్ధతను, ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల చూపిస్తున్న కృషిని ప్రతిబింబిస్తున్నాయని గుప్తా పేర్కొన్నారు.

9 కిలోమీటర్లలో చేపల వేట నిషేధం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఐఎఫ్‌ఆర్, మిలాన్ కార్యక్రమాల దృష్ట్యా సముద్ర జలాల్లో 9 కిలోమీటర్ల మేర చేపలవేట, బోట్లు సంచారాన్ని నిలిపివేస్తున్నట్లు మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అటు సాగర్‌నగర్ నుంచి ఇటు ఫిషింగ్ హార్బర్ వరకు ఉన్న ప్రాంతంలో ఈనెల 17 నుంచి 25 వరకు నిషేధం అమలులో ఉంటుందన్నారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్డ్	206	230
స్కిన్‌లెస్	234	240

EENADU Classifieds

AUTO — VEHICLES FOR SALE

Maruti Car for sale 2008 Model Alto LXI (4 in all) submit sealed quotation on or before 16-02-2026 in the name of head master DAV Public School. Cont: 08924-224132, 9494289271.

REAL ESTATE — LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవే 1/2KM తారురోడ్డు పేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

BUSINESS SERVICES

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ సంస్థలలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై AP అంతటా మార్జిగేజ్ లోన్స్, స్థిరాస్తి ఎర్నర్ ఉన్నా ఏవసైజుల్ ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్జిగేజ్ లోన్ ఇవ్వబడును. 50లక్షలలోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్, ఇళ్ల స్థలాలు, పొలాలు, ఫ్యాక్టరీలు, స్థిరాస్తులు, కాలేజీలపై తక్కువ వడ్డీలో ఫైనాన్స్ చేయబడును. బ్యాంకు లోన్స్ ఇవ్వబడును. *నో సివిల్/ నో బ్రోకర్స్ *MSR గ్రూప్, వైజాగ్. Ph.:9121314141.

JOBS

Wanted Part / Full Time Sales Promoters for well reputed Real Estate Co. MVP Vizag. Ph: 9493244471, 9396972239.

Job Opportunity. A fast growing org. shortly opening new branches in Vizag & reqd... (1) Sr. Manager (2) Field Officers (3) PRO. M/F. Age: 30+. Yrly Pkag: 5-15 Lakhs (Nego). For Intrw. ✆ 9347268543.

WALK - IN - INTERVIEW
An A1 GRADE COMPANY in Vizag/ Telangana Required the Following Positions.
★ Asst. GENERAL MANAGERS: 10 Posts M/F Qlf: Degree to P.G. VRS/Retd., in any Sectors. Age: 35 to 65 Good Package, Flexible Timing, Attractive Remuneration.
★ MARKETING MANAGERS: 10 Posts Qlf: Degree & Above, Need min., 1 Year Exp. in any Marketing Field Like Real Estate/ LIC/ Chit fund Companies Good Package + Perks.
Note: Interviews on 12th & 13th Morning 10 to 7 PM. attend with Resume.
Con: Y.K.Rao - DGM Doctors Colony, VSP. Ph: 8121100599

ఉద్యోగ అవకాశం
20 సం॥ సుదీర్ఘ అనుభవం కలిగిన కార్పొరేట్ కంపెనీలో వైజాగ్ బ్రాంచ్‌లో పనిచేయుటకు క్రింద పేర్కొన్న స్టాఫ్ కావలెను.
★BRANCH MANAGERS (M/F): 2 No's
★DEVELOPMENT OFFICERS (M/F): 3 No's
అర్హత: ఏదైనా డిగ్రీ, ఏజెన్సీ అనుభవం Minimum 3 to 5 years experience in Govt. / Retd. / Pvt. / Ex. Servicemen. Package: Rs. 80.000 to 1.6 Lakhs PM Interviews on: 12th & 13th Feb. 2026
Con: VADREVU SRINIVAS - DGM B.S. LAYOUT, VSP Ph: 7207744599 8555968393

Gujarat నిస్సాన్‌గార్లో ఉన్న హాస్టల్‌లో పనిచేయుటకు వంట మాస్టర్ స్టాఫ్, హెల్పర్స్ కావలెను. మెస్ కాంట్రాక్ట్ కి ఇవ్వబడును. సెల్: 9505701977.

లేడీ ఆఫీస్ ఇంచార్జి -1, Qlf : డిగ్రీ, శాలరీ-15వేలు, ఆఫీస్ బాయ్ -1, ఆయా -1 ఉద్యోగుల కావలెను. MSR కన్స్ట్రక్షన్స్, శ్రీకన్య థియేటర్ దగ్గర, న్యూ కాలనీ, వైజాగ్. Ph: 9121232326

DRIVERS

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు అనుభవంగల కార్ డ్రైవర్స్ (2) కావలెను. జీతం: 15,000/- - 18,000/- ✆ 7093563940, 9603167030

SECURITY GUARDS

వైజాగ్‌సిటీలో అన్ని ప్రాంతాల్లో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్, హౌస్‌కీపింగ్స్, ఆఫీస్ స్టాఫ్ లేడీస్ & జెంట్స్ కావలెను. రూమ్, భోజనం ఫ్రీ. జీతం 18 వేలు, 36 వేలు. ✆ 6300071128.

కావలెను
Electrical D.C — వాల్తేరు RTC డిపో నందు పనిచేయుటకు ITI పాస్ అయిన వారికి ప్రాధాన్యత ఉంటుంది.
SD Oil TopUp — విశాఖపట్నం RTC డిపో మద్దిలపాలెం లేదా RTC కాంప్లెక్స్ డిపోలు నందు పనిచేయుటకు 7వ తరగతి చదివినవారు కావలెను.
శ్రీ లక్ష్మీ ప్రసన్న సర్వీసెస్ ఆరిలోవ, విశాఖపట్నం 80080 58734

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుం టున్న క్లెయిములకు ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటన ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.